S.S.C. PUBLIC EXAMINATIONS, MARCH-2019

PRINCIPLES OF VALUATION

SECOND LANGUAGE TELUGU

ద్వితీయభాష : తెలుగు

సాధారణ సూచనలు:

1. అసిస్టెంట్ ఎగ్జామినర్స్, తప్పులను అండర్‌లైన్ చేసి చూపవలెను.
2. కరెక్ట్ ఆన్సర్‌ను (✔) తోను, కానిచో (×) తోను చూపవలెను.
3. విద్యార్థి స్థాయిని బట్టి ఆన్సర్‌కు మార్కులు వేయవలెను.
4. సమాధానం విషయానుగుణంగా ఉంటే కనిష్టంగా సగం కంటే ఎక్కువ మార్కులనివ్వాలి.
5. 1/4, 3/4 వంటి మార్కుల నీయరాదు.
6. విద్యార్థి రాసిన అంశాలలో ప్రతిపదార్థము, పద్యపూరణ–భావం, లఘురూప, వ్యాసరూప సమాధానాలలో అక్షర దోషాలకు 1/8 మార్కు చొప్పున గరిష్టంగా ఒక్కొక్క విభాగానికి 1 మార్కు చొప్పున తగ్గించాలి.
7. ఒకే విధమైన తప్పులను ఒక తప్పుగానే లెక్కలోకి తీసుకొనవలెను.
8. కరెక్ట్ కాని ఆన్సర్స్‌ను కొట్టివేసి మార్జిన్‌లో '0' (సున్న) లేదా (Zero) అని వ్రాయవలెను.
9. అధికముగా (Extra) వ్రాసిన ఆన్సర్స్‌ను కూడా పరిశీలించి, మార్కులను వేసి, ఎక్కువగా మార్కులను పొందిన వానిని కౌంటింగ్ లోనికి తీసుకొని, మిగిలిన వాటికి "అధికము" (Extra) అని వ్రాయవలెను.
10. అసంగతము, అప్రస్తుతము, అధికము (Extra) అయిన ఆన్సర్ దగ్గర ఆయా పదములను వ్రాయవలెను.
11. పేజివారీ, మార్కులను కుండలీకరించి (round) చేయవలెను మార్కులు లేనిచో "NIL" అని వ్రాయవలెను.
12. పేజీవారీ, ప్రశ్నవారీ మార్కుల సమానతను పరిశీలించిన తరువాతనే, రౌండ్ ఫిగర్ చేసి అక్షరములలో (In words) వ్రాయవలెను.
13. ఉత్తీర్ణత (Pass)కు దగ్గరగా నున్న విద్యార్థి ఆన్సర్ షీట్‌ను మరొకమారు చెక్‌చేసి విద్యార్థికి న్యాయము (Justice) జరుగునట్లు చూడవలెను.

.....

పార్టు - ఎ

I. అవగాహన - ప్రతిస్పందన **20 మా**

1. పద్యాన్ని చదివి ప్రశ్నలకు తగిన సమాధానాలు రాయడం. **5 ×1 = 5 మా**

సరియైన ప్రతి సమాధానమునకు ఒక్కొక్క మార్కు ఇవ్వవలెను.

సూచన : సమాధానాన్ని ఒక్క పదం / ఒక్క వాక్యంలో రాసిన

(అ) మంచి

(ఆ) పరహితము

(ఇ) భూమి, నీరు, అగ్ని, గాలి, ఆకాశం

(ఈ) పరహితునకు / పరులకు మేలు చేసేవారికి

(ఉ) భూత పంచకమునకు / పంచభూతాలకు

2. పద్యాన్ని చదివి ప్రశ్నలకు తగిన సమాధానాన్ని గుర్తించడం. **5 ×1 = 5 మా**

సరియైన జవాబునకు ఒక్కొక్క మార్కు ఇవ్వవలెను.

(అ) - సి (అబద్ధం)

(ఆ) - బి (వేగపడకూడదు)

(ఇ) - బి (నిజం చెప్పేవాడు)

(ఈ) - ఎ (వినాలి)

(ఉ) - బి (సుమతీ)

ఆ. పేరాను చదివి ప్రశ్నలకు జవాబులు రాయడం $5 \times 1 = 5$ మా

సరియైన ప్రతి సమాధానమునకు ఒక్కొక్క మార్కు ఇవ్వవలెను.

(సూచన: సమాధానాన్ని ఒక్కపదం / ఒక్క వాక్యంలో రాసిన)

(అ) బహుమనీ

(ఆ) మహ్మద్ కులీకుతుబ్‌షా

(ఇ) అబ్దుల్ హసన్ కుతుబ్‌షా

(ఈ) తానాషా

(ఉ) మంచి రాజు

4. పేరాను చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించడం $5 \times 1 = 5$ మా

సరియైన ప్రతి సమాధానమునకు ఒక్కొక్క మార్కు ఇవ్వవలెను.

(సూచన: సమాధానాన్ని ఒక్కపదం / ఒక్క వాక్యంలో రాసిన)

(అ) దారం తెగిన గాలిపటం

(ఆ) పొదుపు

(ఇ) వ్యక్తిత్వం

(ఈ) ధనం, జలం, భాషణం

(ఉ) కోరికలు

II. వ్యక్తీకరణ – సృజనాత్మకత (40 మా)

అ) ఇవ్వబడిన ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో జవాబులు రాయడం (5–10) 6×3=18 మా

ఒక్కో ప్రశ్నకు మూడు మార్కులు

సమాధానంలోని విషయం, వాక్య నిర్మాణ క్రమమునకు 2 మా.
అక్షర దోషాలు లేకుండా రాస్తే 1 మా. } **3 మా**

సూచన : సరైన అభివ్యక్తి కలిగిన అంశములు ఏవి రాసినా తదనుగుణంగా మార్కులు ఇవ్వవలెను.

5. i) అనేక కష్టాలు చుట్టుముట్టినా బతకగలరు.

ii) సంపదలన్నీ పోయి పేదరికం వచ్చినా బతకగలరు.

iii) ధనం నష్టమై జీవితం కష్టాలపాలైనా సరే.

iv) మానధనులు మాటను మాత్రం తప్పరు.

6. i) సూర్యోదయం కాగానే చీకటి తొలగిపోతుంది.

ii) ఆ వెలుగుతో ప్రపంచానికి కొత్త చైతన్యం వస్తుంది.

iii) అలాగే కష్టాలు, దుఃఖాలు అనే చీకట్లు పోయి జీవితంలో ఆనందం వస్తుంది.

iv) అందుకు కవి "చిమ్మ చీకటి రాత్రి శిథిలమైపోయింది" అని అన్నాడు.

7. i) అందరూ ఆచరించదగిన సక్రమమైన దానిని ధర్మం అంటాం.

ii) ఆపద సమయాల్లో ఆచరించేది ఆపద్ధర్మం.

iii) ధర్మబద్ధమైన జీవితం వల్ల కీర్తిప్రతిష్ఠలు వస్తాయి.

iv) ధర్మరాజు వంటివారు వారి తాతతండ్రుల ధర్మమార్గంతో నడిచారు.

v) అందుకే అన్నిటికంటే శ్రేష్ఠమైనది ధర్మం.

8. i) మనిషి సుఖంగా జీవించాలంటే ధనం కావాలి.

ii) ధనం కోసం మనిషి ఎంతో తాపత్రయపడతాడు.

iii) ధనవంతులకు సంఘంలో హోదా, పలుకుబడి ఉంటాయి.

iv) గౌరవ మర్యాదలన్నీ డబ్బు చుట్టూనే తిరుగుతాయి.

v) అందుకే "ధనమూలం మిదం జగత్" అన్నమాటల్లో వాస్తవం ఉంది.

9. i) 1916 సెప్టెంబరు 16న తమిళనాడులోని మధురైలో సుబ్బులక్ష్మి జన్మించింది.

ii) తల్లిదండ్రులైన సుబ్రహ్మణ్య అయ్యర్, షణ్ముఖ వడివుల నుంచి క్రమశిక్షణ, సంగీత పరిజ్ఞానం నేర్చుకుంది.

iii) బాల్యంలోనే తండ్రిని పోగొట్టుకుని మద్రాసుకు వెళ్లింది.

iv) చిన్నతనం నుంచి సంగీతం పట్ల మక్కువ కలిగిన సుబ్బులక్ష్మి పదవ ఏటనే కచేరి చేసింది.

10. i) గోపన్న రామకోటి పూర్తి చేసిన శుభసమయంలో అన్నసమారాధన ఏర్పాటుచేశాడు.

ii) వంటవాళ్లు తవ్విన గంజిగుంటలో పడి గోపన్న కుమారుడు మరణించాడు.

iii) మరణించిన తన కుమారుని బతికించమంటూ గోపన్న రాముని మనసు కరిగేలా ప్రార్థించాడు.

iv) చనిపోయిన గోపన్న కుమారుడు నిద్రనుంచి లేచినట్లు లేచాడు.

v) గోపన్న భక్తిని కొనియాడిన ప్రజలు నాటినుంచి 'రామదాసు' అని పిలవడం ప్రారంభించారు.

ఆ) ఇవ్వబడిన ప్రశ్నలకు పది వాక్యాల్లో సమాధానాలు రాయడం (11-12) **2×6=12 మా**

ఒక్కో ప్రశ్నకు 6 మార్కులు

విషయానికి తగిన భావం, సారం రాస్తే	**3 మా.**	**6 మా**
వాక్య నిర్మాణ క్రమం	**1 మా.**	
మంచి పదజాలాన్ని వినియోగిస్తే	**1 మా.**	
అక్షర దోషాలు లేకుండా రాస్తే	**1 మా.**	

సూచన : సరైన అభివ్యక్తి కలిగిన అంశములు ఏవి రాసినా తదనుగుణంగా మార్కులు ఇవ్వవలెను.

11. i) "అవసరమైనప్పుడు చెప్పే మంచిమాట ఎంతో మంచి చేస్తుంది.

ii) "మొద్దబ్బాయిలూ మహామేధావులే" పాఠ్యం ద్వారా ఈ విషయాన్ని సమర్థించవచ్చు.

iii) రామాచార్లు, సుబ్రహ్మణ్యం ఇద్దరూ చదువులో వెనకబడ్డవారని విద్యార్థులు ఎగతాళి చేసేవారు.

iv) రామచంద్ర మాత్రం వీరిని ఏమీ అనకుండా ఉండడమే కాక వీరిలో ఏ లోపం లేదని భావించేవాడు.

v) అందుకే రామాచార్లు, సుబ్రహ్మణ్యంలు రామచంద్రకు తమ బాధలను చెప్పుకోగలిగారు.

vi) రామచంద్ర వీరిద్దరికీ తగిన సమయంలో తగిన సలహా ఇచ్చారు.

vii) రాతి బసవడుగా పేరుపొందిన రామాచార్లు స్టేషన్‌మాస్టరుగా స్థిరపడ్డాడు.

viii) చెక్కబసవడుగా పేరుపొందిన సుబ్రహ్మణ్యం సంస్కృత విశ్వవిద్యాలయంలో రీడర్‌గా స్థిరపడ్డారు.

ix) అవసరమైన సమయంలో వీరిద్దరికీ రామచంద్ర చెప్పిన సలహా వీరికి ఎంతో మంచిచేసింది.

x) మనం కూడా మన స్నేహితులకు, బంధువులకు, ఆప్తులైన వారికి అవసరమైన సమయంలో మంచిచేసే మాటలను చెప్పడం ఉత్తమం.

(లేదా)

i) "మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ" అని పెద్దలు అంటారు.

ii) అందువల్ల నేను తల్లిదండ్రులను, గురువులను ప్రత్యక్షదైవాలుగా భావిస్తాను.

iii) తల్లిదండ్రులు పిల్లలను అల్లారుముద్దుగా పెంచి పోషిస్తారు.

iv) తమ బిడ్డల కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధపడతారు.

v) తమ బిడ్డల క్షేమమే తమ క్షేమంగా భావిస్తారు.

vi) బిడ్డలకు ఏ కష్టమూ రాకుండా కంటికిరెప్పలా కాపాడతారు.

vii) తల్లిదండ్రులు జన్మనిచ్చి అభివృద్ధికి పాటుపడితే, గురువు విజ్ఞానాన్నిచ్చి ప్రగతికి దోహదపడతారు.

viii) విద్యార్థుల ఉన్నతే ధ్యేయంగా గురువు జీవిస్తాడు.

ix) విద్యార్థి ప్రగతిని తన ఎదుగుదలగా భావించి మురిసిపోతాడు.

x) ఉత్తమపౌరులుగా ఎదగడంలో గురువు కీలకపాత్ర వహిస్తాడు.

12. పాండవుల స్వభావం :

i) పాండవులు సరళస్వభావులు, ధర్మసంపన్నులు.

ii) క్రూరత్వాన్ని దరిచేరనివ్వరు, చెడుకార్యాలు చేయరు.

iii) యుద్ధం కంటే శాంతికి ప్రాధాన్యం ఇస్తారు.

iv) ధృతరాష్ట్రుడు, భీష్ముడు మొదలగు పెద్దలపట్ల అమిత గౌరవ, మర్యాదలు కలవారు.

కౌరవుల స్వభావం :

i) కౌరవులు రాగద్వేషాలకు లోబడతారు.

ii) ఎదుటివారి సంపదలను హరించాలని చూస్తారు.

iii) యుద్ధానికి కాలుదువ్వుతారు.

iv) చెడు ఆలోచనలు, భోగతృష్ణ కలవారు.

v) ఈర్ష్య, క్రోధం, పరుషభాషణం, మిత్రద్రోహం వంటి అవగుణాలు కలిగినవారు.

(లేదా)

i) శ్రీ వేంకటేశ్వరుని వివాహానికి పార్వతీదేవి, సరస్వతీదేవి మొదలగువారు పెళ్ళి ముత్తయిదువులుగా వచ్చారు.

ii) వివాహ కార్యక్రమాన్ని కశ్యపుడు చేస్తుండగా మంగళస్నానాలు చేయించారు.

iii) పుణ్యాహవచనాన్ని, గౌరీవ్రతాన్ని చేయించారు.

iv) సముద్రుడు శ్రీహరి "కాశీయాత్ర"ను విరమింపచేశాడు.

v) వధూవరులకు నూతన వస్త్రాలు, చందనగంధాన్ని, వివిధరకాల పుష్పాలను ఇచ్చాడు.

vi) శ్రీ వేంకటేశ్వరస్వామికి తన కుమార్తెను ఇచ్చి పాణిగ్రహణం చేశాడు.

vii) మునులు లక్ష్మీదేవిని స్తుతించారు.

viii) శ్రీహరి రమ మెడలో మంగళసూత్రాన్ని కట్టాడు.

ix) వధూవరులు తలంబ్రాలు పోసుకున్నారు.

x) లక్ష్మీదేవితో కలిసి శ్రీ వేంకటేశ్వరుడు లాజహోమంలాంటి కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

ఇ) **ఇవ్వబడిన ప్రశ్నలలో రెండింటికి సమాధానాలు రాయడం (13-14)** **2×5= 10 మా**

ప్రతి ప్రశ్నకు 5 మార్కులు

13. చూసిన వివాహ ఘట్టాన్ని వర్ణిస్తూ మిత్రునికి లేఖ.

i.	స్థలం, తేది	1/2 మా	**5 మా**
ii.	సంబోధన	1/2 మా	
iii.	విషయానుగుణంగా రాస్తే	3 మా	
iv.	దిగువ సంబంధవాచకం	1/2 మా	
v.	చిరునామా	1/2 మా	

(లేదా)

నాలుగు రోజులు సెలవు కోరుతూ తరగతి ఉపాధ్యాయునికి లేఖ.

i.	స్థలం, తేది	1/2 మా	**5 మా**
ii.	సంబోధన	1/2 మా	
iii.	విషయానుగుణంగా రాస్తే	3 మా	
iv.	దిగువ సంబంధవాచకం	1/2 మా	
v.	చిరునామా	1/2 మా	

14. శతక మాధురి పద్యాల ఆధారంగా అలవరుచుకోవాల్సిన గుణగణాలు రాయడం.

i) పెద్దలపట్ల గౌరవభావం కలిగి వృద్ధులకు సేవచేయడం.

ii) ఏకాగ్రబుద్ధితో గురువునే ధ్యానిస్తూ పనులు చేయాలి.

iii) తల్లిని ప్రత్యక్షదైవంగా భావించి సేవచేయాలి.

iv) అసత్యములు ఆడరాదు.

v) శత్రువులు దండెత్తి వచ్చిపుడు వెన్నుచూపకూడదు.

vi) దానగుణాన్ని అలవరచుకోవాలి.

vii) భగవంతుని సేవలో తరించాలి.

viii) ఆపదలకు కుంగిపోరాదు

ix) సంపదలకు గర్వించడం చేయరాదు.

x) అంతటా భగవంతుడు నిండి ఉన్నాడనే భావాన్ని అలవరచుకోవాలి.

(లేదా)

'ఒక రంగంలో రాణించలేనివారు వేరే రంగంలో రాణించవచ్చు' అనే అంశంపై వ్యాసం

i.	ఉపోద్ఘాతం	1 మా	**5 మా**
ii.	విషయ వివరణ	2 మా	
iii.	ముగింపు	1 మా	
iv.	వాక్యనిర్మాణం, అక్షరదోషాలు లేకుండా రాస్తే	1 మా	

పార్ట్ - బి

III. భాషాంశాలు (పదజాలం - వ్యాకరణం) **20 ×1= 20 మా**

ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించి, వాటి కెదురుగా ఉన్న బ్రాకెట్లలో ఆ జవాబును సూచించే అక్షరాన్ని రాయడం.

1.	A	-	నేర్పు	10.	C	-	'మ' గణం
2.	C	-	నృపతి, నృపాలుడు	11.	A	-	యతి
3.	B	-	దమ్మం	12.	C	-	అతిశయోక్తి
4.	B	-	సత్యం	13.	D	-	13
5.	B	-	శాస్త్రం	14.	C	-	సామర్థ్యార్థకం
6.	B	-	ద్వితీయా	15.	B	-	ప్రథమ
7.	D	-	సవర్ణదీర్ఘ సంధి	16.	D	-	నూరుగురు కుమారులు
8.	D	-	విశేషణం	17.	D	-	జానకి
9.	D	-	చెట్టు	18.	B	-	అసమాపక క్రియ

క్రింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయడం.

19. అర్థవంతమైన వాక్యం రాసిన.

20. అర్థవంతమైన వాక్యం రాసిన.